హైదరాబాద్ వాతావరణ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 27-09-2025 సమయం 1.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా పలు అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్ (ATC) లను ఈ ఉదయం ప్రారంభించారు.

2. గత పదకొండేళ్ళలో దేశంలో అన్ని రంగాల్లో సమూలమైన మార్పులు వచ్చాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

3. రాష్ట్రంలో రెండో రోజు భారీ వర్షాలు కురుస్తున్నాయి. మూసీ నది పరివాహక ప్రాంతాలు వరదల్లో మునిగాయి. ఎంజీబీఎస్ బస్టాండు వరద నీటిలో మునగడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు.

4. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ , విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది.

**CM**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 65 చోట్ల అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్ ( ATC)లను ఈ ఉదయం దృశ్య మాధ్యమం ద్వారా ప్రారంభించారు. హైదరాబాద్ సమీపంలో మల్లేపల్లి ITI ప్రాంగణంలోని అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ లను వర్చ్యువల్ గా ప్రారంభించారు. ముఖ్యంగా 6 దీర్ఘ కాలిక , 23 స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి కోర్సులను ఏటా లక్షా 70 వేల మంది యువతకు ఈ ATC లు అందిస్తాయి. మంత్రులు పొన్నం ప్రభాకర్ , శ్రీధర్ బాబు , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , పార్లమెంటు సభ్యులు మల్లు రవి , అనిల్ కుమార్ యాదవ్ , తదితరులు హాజరయ్యారు. కాగా పలువురు మంత్రులు ప్రముఖులు, వివిధ జిల్లాల్లో జరిగిన ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

-----MSL

**GSI**

గత పదకొండేళ్ళుగా దేశంలో సమూలమైన మార్పు వచ్చిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి   కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లోని బండ్లగూడ వద్ద  GSI లో జరిగిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో మంత్రి ఈ ఉదయం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...  2047 నాటికి వికసిత భారత్ గా దేశం అభివృద్ధి చెందేందుకు ప్రతి ఒక్కారు తమవంతు కృషి చేయాలన్నారు.  ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశంలో పేదలకు మేలు జరిగాలనీ, దేశం అభివృద్ధి చెందలని నిరంతరం కృషి చేస్తున్నారనీ, వారి జీవితం అందరికీ ఆదర్శమని చెప్పారు. అందుకే, ఆయన 75వ జన్మ దినాన్ని పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

**(Soundbyte- కిషన్ రెడ్డి)**

దేశంలో కీలక ఖనిజాలను గుర్తించి   , కనుగొని కీలక ఖనిజాలను అందించటంలో     GSI  విశేష సేవలు అందిస్తోందని మంత్రి కొనియాడారు.

---MSL

**రాజ నర్సింహా**

కాంగ్రెస్ ప్రజా పాలనలో సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా మహిళా  , శిశు సంక్షేమ శాఖ , వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ఐ.టి.ఐ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దివ్యాంగుల సహాయక ఉపకరణాల పంపిణీ చేసి మంత్రి మాట్లాడారు.  తమ ప్రభుత్వ ప్రజా పాలనలో చేయూత పింఛన్లు సకాలంలో అందిస్తున్నామని,  దివ్యాంగుల సంక్షేమానికి బ్యాటరీ ట్రై సైకిల్స్      ,  వినికిడి పరికరాలు సహా వివిధ ఉపకరణములు దివ్యాంగులకు పంపిణీ చేస్తున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.

పీటీసీ, సంగారెడ్డి

**పొంగులేటి శ్రీనివాస్**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పేదలకు    ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద త్వరలో అపార్ట్‌మెంట్ తరహా ఇండ్లను  అందిస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. కంటోన్మెంట్

నియోజకవర్గంలోగల రసూల్ పురలో 344 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంత్రి పొన్నం ప్రభాకర్ , ఎంపీలు ఈటల రాజేందర్ , అనిల్ కుమార్ యాదవ్ , ఎమ్మెల్యే గణేష్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్.జా ప్రభుత్వం తొలివిడతగా 4 లక్షల 50 వేల ఇండ్ల నిర్మాణానం చేపడుతున్నట్లు చెప్పారు. మరో మూడు విడతల్లో కూడా మంజూరు చేస్తామన్నారు.

MSL

**Seva Parv-14**

వారసత్వం-వీరులకు వందనం:

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం సేవా-సుపరిపాలనే మంత్రంగా దేశంలో పరివర్తన కోసం నిరంతరం కృషి చేస్తోంది. సేవా పర్వ్ - సీరీస్ లో భాగంగా , దేశ వారసత్వాన్ని పరిరక్షించి , స్వాతంత్ర సమరవీరులను ప్రభుత్వం గౌరవించటంపై ఈ నాటి ప్రత్యేక కథనాన్ని అందిస్తున్నాము.

**(Voicepackage)**

ఒక దేశం వీరుల ధైర్యంతో నిర్మితమౌతుందని పెద్దలు చెబుతారు. స్వాతంత్ర్య సమరయోధులు , ఆలోచనాపరులు, మేధావులు దార్శనికతతో దిశానిర్దేశం చేసే వారసత్వ సంరక్షకులు. నరేంద్ర మోదీ ప్రభుత్వం వీరుల స్మారక చిహ్నాలు , జాతీయ చిహ్నాలతో దేశ వారసత్వవైభవాన్ని వేడుక చేసింది. ఎన్నో స్మారక చిహ్నాలను ప్రభుత్వం గత 11 ఏళ్ళలో పునరుద్ధరించటమే కాక కొత్తవాటినీ నిర్మించింది. పార్లమెంట్ కొత్త భవనాన్ని ప్రారంభిస్తూ ప్రధానమంత్రి మోదీ అలాంటి చిహ్నాల ప్రాముఖ్యతను వక్కాణించారు.

(PM BYTE) https://www.youtube.com/watch?v=FMLma-rCZPY (from41')

ఢిల్లీలోని నేషనల్ వార్ మెమోరియల్ మన వీర సైనికుల ధైర్యానికీ త్యాగానికీ నివాళిగా నిలుస్తుంది. అమృత్‌సర్‌లో, పునరుద్ధరించిన జలియన్‌వాలా బాగ్ స్మారకం , స్వాతంత్ర్య పోరాట చీకటి అధ్యాయాల జ్ఞాపకాలను సజీవంగా ఉంచుతుంది. తీన్ మూర్తి ఎస్టేట్‌లో , ప్రధానమంత్రి సంగ్రహాలయం సాంతత్రానంతరం గణతంత్రాన్ని నడిపించిన ప్రజాస్వామ్య స్ఫూర్తిని సాక్షాత్కరిస్తుంది. ఇవి కట్టడాలు మాత్రమే కావు , గతానికీ వర్తమానానికీ భవిష్యత్ కూ సజీవ వారధులు.

---------MSL

**మంత్రి కోమటిరెడ్డి**

బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించి దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండలో ఆయన ఈ రోజు మాట్లాడుతూ... పకడ్బందీగా బీసీలకు రిజర్వేషన్ అమలు చేస్తూ జీవో 9ను జారీ చేశామని అన్నారు. బీసీలకు న్యాయం జరగాలనే ఆలోచనతో ఇచ్చిన మాట ప్రకారం బీసీ లకు 42శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నామని చెప్పారు.

**బైట్... మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**పీటీసీ, నల్లగొండ**

**కరీంనగర్ బైట్**

కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 22 నుండి జీఎస్టీ తగ్గించడంతో లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కరీంనగర్ లో హోటల్ నిర్వహిస్తున్న కన్నె కృష్ణ చెప్పారు. ఇది సామాన్య ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు ఊరట నిస్తునిస్తోందని ఆకాశవాణికి తెలిపారు.

**కన్నె కృష్ణ బైట్**

**పీటీసీ, కరీంనగర్**

**WEATHER:**

మరోవైపు రాష్ట్రంలో ఈ రోజు , రేపు ఓ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. వికారాబాద్, సంగారెడ్డి జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేయగా, ఉమ్మడి వరంగల్, మెదక్, నిజమాబాద్, రంగారెడ్డి జిల్లాలకు ఆరేంజ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా నిన్న పలు చోట్ల భారీ వర్షాలు నమోదయ్యాయి.

PN

**వర్షాలు-రాష్ట్రం:**

రాష్ట్రంలో వరుసగా రెండో రోజు భారీ వర్షాలు కురుస్తున్నాయి. వరుసగా రెండో రోజు కూడా హైదరాబాద్లో భారీ వర్ష సూచన ఉండటంతో పోలీస్ , ట్రాఫిక్ హైడ్రా, జీహెచ్ఎంసీ, విద్యుత్తు విభాగాలన్నీ అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నగరంలో నీరు నిలిచే ప్రాంతాలు , మూసీ ప్రమాదకరంగా ప్రవహించే ప్రాంతాల్లో అధికారులు ప్రజలను హెచ్చరించేలా బోర్డులు పెట్టాలని , అటు వైపు వాహనాలు , ప్రజలు వెళ్లకుండా దారి మళ్లించాలని సూచించారు.

**<u>వర్షాలు హైదరాబాద్:</u>**

హైదరాబాద్ లో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా చాదర్‌ఘాట్ సమీపంలోని మూసానగర్‌లో సుమారు 200 ఇళ్లు నీట మునిగాయి. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా అంబర్ పేట సర్కిల్ గోల్నాక లంక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముంపు బాధితులకు జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాన్ని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ సందర్శించి , వరద బాధితులతో మాట్లాడారు. పునరావాస కేంద్రాల్లోనీ వరద బాధితులకు భోజన సదుపాయం, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. మూసారంబాగ్ దగ్గర మూసీ నదిపై నిర్మాణంలో ఉన్న నూతన వంతెనను కూడా ఆయన పరిశీలించారు. MGBS బస్సు స్టేషన్ కూడా వరద నీటిలో మునిగిపోయింది.

**<u>వర్షాలు-భద్రాద్రి:</u>**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో కాలి నడకన వాహనాలతో రోడ్లు , వంతెనలు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆ జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ సూచించారు. పీటీసీ భద్రాద్రీ

**<u>వర్షాలు-గద్వాల:</u>**

జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని , అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని ఆ జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ప్రజలకు సూచించారు.

పీటీసీ, గద్వాల

**<u>వర్షాలు యాదాద్రి</u>**

యాదాద్రి భువనగిరి జిల్లాలో నిన్న రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలకు వాగులు , వంకలు పొంగిపొర్లుతున్నాయి. మూసీ నది ఉధృతితో బీబీనగర్ –భూదాన్ పోచంపల్లి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మోత్కూరులోని పెద్ద చెరువు కట్ట కుంగిపోవడంతో మోత్కూరు బస్టాండ్ నుంచి వెళ్లే ఆర్టీసీ బస్సుల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు.

పీటీసీ, భువనగిరి

**HARISH RAO**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం వల్లే హైదరాబాద్ నగరం జల దిగ్బంధంలో చిక్కుకుందని బీఆర్ఎస్ నాయకుడు, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. భారీ వర్షాలు ఉంటాయని వెదర్ రిపోర్ట్ వచ్చినా ప్రభుత్వం అప్రమత్తంగా లేదన్నారు. వరద అంచనా వేయడంలో, ప్రణాళికలు వేయడంలో, ప్రభుత్వ విభాగాల సమన్వయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

X

**వర్షాలు...ఆర్టీసీ**

మూసీ వరదలు ఎంజీబీఎస్ బస్టాండు ప్రాంగణాన్ని చుట్టుముట్టడంతో ప్రయాణికులు అటువైపు రావొద్దని ఆర్టీసీ సంస్థ సూచించింది. ఆదిలాబాద్ , కరీంనగర్, మెదక్, నిజమాబాద్ వైపు వెళ్లే బస్సులు సికింద్రాబాద్ జేబీఎస్ నుంచి, వరంగంల్, హన్మకొండ, తొర్రూర్ వైపు వెళ్లే బస్సులు ఉప్పల్ క్రాస్ రోడ్స్ నుంచి, సూర్యాపేట, నల్లగొండ, విజయవాడ వెళ్లే బస్సులు ఎల్బీ నగర్ నుంచి నడుస్తాయని పేర్కొంది. అటు మహబుబ్ నగర్ , కర్నూల్, బెంగళూరు వైపుకు వెళ్లే బస్సులు ఆరాంఘర్ నుంచి వెళ్తున్నాయని చెప్పింది.

PN

**MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 126వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

NSD

**కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి**

స్వాతంత్ర్యం, సామాజిక న్యాయం కోసం జీవితాంతం కృషి చేసిన తెలంగాణ బాపూజీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఈ రోజు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఆయనకు నివాళులర్పించారు. ఉద్యమకారుడు అనే పదానికి నిలువెత్తు నిర్వచనం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడుతూ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే. తారక రామారావు గుర్తు చేసుకున్నారు.

డెస్క్

**కొండా లక్ష్మణ్ బాపూజీ**

బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు పాటుపడిన మహనీయుడు బాపూజీ అని బీజేఎల్పీ నేత , ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నారు. నిర్మల్ లో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు.

పీటీసీ, నిర్మల్

**పర్యాటక దినోత్సవం యాదాద్రి**

అంతర్జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా తెలంగాణ పర్యాటక శాఖ ప్రతిష్ఠాత్మకంగా ప్రదానం చేసే "తెలంగాణ టూరిజమ్ ఎక్సెలెన్స్ అవార్డు"కు ఈసారి యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఎంపికైంది. ఆలయ సిబ్బంది కృషికి అరుదైన గౌరవం దక్కిందని ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గగులోతు రవి హర్షం వ్యక్తం చేశారు.

పీటీసీ, యాదాద్రి